ESTD. 1930

ప్రతి 3 అణాలు

# జమీన్‌రైతు

సంపుటి — 23
సంచిక — 12
★
23—3—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి.

# జిల్లా మేజస్ట్రేటు నోటీసుకు 'జమీన్ రైతు' జవాబు

జమీన్‌రైతుకు నెల్లూరు జిల్లా మేజస్ట్రేటు శ్రీ బి. జోగప్ప గారిచ్చిన నోటీసుకు, యీదిగువ సమాధానం పంపబడింది. నోటీసులోని అంశాలు గతవారం పత్రికలోనే క్లుప్తంగా యివ్వబడ్డాయి

11-3-51 తేదీ గల నోటీసుకు జవాబుగా యీ క్రింది సదహరించిన విషయాలు మీ దృష్టికి తెస్తున్నాము.

(1) మలయప్పన్ దంపతులకు బహూకరించారన్న విషయంలో, 2-6-50 తేదీ 'జమీన్ రైతు' లో మలయప్పన్ మార్పు సందర్భంలో, నెల్లూరు జిల్లా కలెక్టరుగా వారు గావించిన అమూల్యసేవను మిక్కిలి ప్రశంసించియున్నాము. 23-6-50 తేదీ 'జమీన్ రైతు'లో వారికి వెండిపన్ను చేసిన చేతికర్ర, ఆయన సతీమణికి బంగారుగొలుసు యివ్వబడ్డట్టు ప్రకటించబడింది. అవి ఇచ్చారన్నరోజు ఆయన యిప్పుడు కలెక్టరుగాలేరు. ఈ వార్త యదార్థం తెలిసినందున ఆ మరువారమే ఖండింపబడింది. మలయప్పన్‌కుగాని, బహూకరించారన్న పెద్దమనుష్యులకుగాని జమీన్ రైతుపట్ల ఏలాటి ఆక్షేపణలేదు. ఈ ప్రకటన ఆధారంగా తాము తీసుకొన్న నిర్ణయం, దానిని ఖండించడం యివి అసందర్భంగా వున్నాయి.

(2) మీ నోటీసులోని రెండవ విషయం, దూదల రంగయ్య ప్రొక్యూరింగు ఏజన్సీ రద్దుపరచిన సందర్భములో, 20-10-50 తేదీ జమీన్ రైతులో ప్రకటించబడ్డ దానిలో ఎలాటి అవహేళనలేదు. ఈ విషయంలో జిల్లాసప్లయి ఆఫీసరు ఇచ్చిన అధికారసమాచారం 17-11-50 తేదీ జమీన్ రైతులో ప్రకటించబడింది. జిల్లా సప్లయి ఆఫీసరు నన్ను పంజాయిషీ అడగడంగాని, నేను నా విచారాన్ని తెల్పివుండడంగాని యదార్థం గాదు.

(3) మీ నోటీసులోని మూడవవిషయం: అధికార్లపై కవిత్వధోరణిలో జరిగిన మా వ్యాఖ్యానాల్లో ఎలాటితప్పులేదు సరిగదా, అవి యింకా సువిమర్శకు దోహదమిస్తవి. విద్యుత్తు బస్తాపట్టుకొన్న విషయంలో యదార్థాన్ని, దానికి తోడ్పడ్డ పరిస్థితులను పత్రికలో వివరించాము. తాలూకా సప్లయిఆఫీసరు బదిలీ విషయంలో మేము ప్రజాభిప్రాయాన్ని మాత్రం వ్యక్తపరచాము. ఈ అధికారిపై ప్రజాభిప్రాయం ఎంతవ్యతిరేకముగావుండేది, ఆ తాలూకాకు సంబంధించిన పెక్కుమంది గౌరవనీయవ్యక్తులు, 24-2-51 తేదీ ఆర్థిక మంత్రి నెల్లూరువచ్చినప్పుడు, ఆ ఆఫీసరును మార్చవలసిందిగా రాయబారంపోయిన విషయం నిరూపస్వయముగా తెలిసిందే. ఆవార్తలో ఎలాటి దూషణలుగాని, అవహేళనలుగాని లేవు.

(4) మీనోటీసులో నాల్గవ పేరాలో కనుపరచిన ఆడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు జి. వెంకటరెడ్డిగారి విషయంలో, మేము అతని నిజాయితీని మాత్రమే ప్రకటించాము. అతనికి బదులుచెప్పిన

—కొరవ 10 వ పేజీలో

## పస్తులుండలేక పరదేశానికివచ్చి పట్టెడన్నం సంపాదించుకుంటుండినా చూడలేకపోయింది మృత్యుదేవత!

—o—

### నెల్లూరులో ఒక దక్షిణాది భిక్షుకి దిక్కులేనిచావు

22-3-51 తేదీ రాత్రి 'జమీన్ రైతు' ఆఫీసు అరుగుపై సేలంజిల్లా వాసి కన్నా రాజమ్మ అనే 10 సంవత్సరాల బాలిక, తిండిలేక కృశించిపోయి, కడుపునొప్పితో దిక్కులేని చావుకు గురైంది. ప్రక్కన తల్లి, పసివాడైన అన్న వున్నారు.

అబ్బ! వారి బ్రతుకు వింటుంటే గుండె ద్రవించిపోతున్నది.

వీరిది సేలంజిల్లా. దేవాంగులు. చేనేత వృత్తి. మగదిక్కులేదు. కొన్ని మాసాలుగా నేతకు ఒక్కపోగు నూలుగూడా యివ్వడంలేదట. కఠిన పస్తులతో ఎంతోకాలం అచ్చటే వున్నారు. అడుక్కుతినడానికిగూడా ఆదరించేవారులేరు. నూలుయిచ్చే ఆశలేదు. వారి దీనావస్థచూచి జాలిపడేవ్యక్తిలేదు. కృశించినదేహాలతో, ఊపిరి కొసవెంట్రుకన పెట్టుకొని నెల్లూరుకుచేరి, పల్లె తిరిగి పట్టెడన్నం సంపాయించుకొని అర్ధాకలితో కాలం వెళ్లబుచ్చుతూ, పగపూటల పొగిడుకు న్నారు.

22 తేదీ రాత్రి రాజమ్మ కడుపునొప్పి అన్నదట. నిస్సహాయురాలైనఆతల్లిఏంచేస్తుంది? చేతిలోవున్న అణాకు సోడాతెచ్చి త్రాగించింది. పడుకొన్నారు. తెల్లవారేసరికి ఆ బిడ్డ కళేబరంమాత్రం మిగిలింది. ఎప్పుడుప్రాణంపోయింది ఆతల్లికిగూడా తెలియదు. తిండిలేక పటుత్వంసడలిన ఆజీవం ఆమాత్రపు చిన్నబాధనుగూడా ఓర్వలేకపోయింది పాపం!

ఆ తల్లిబాధ చెప్పడానికిలేదు. పేరడిగితే, తన దీనావస్థనువర్ణిస్తూ, బిగ్గరగా విలపిస్తున్నది.

చేనేతవారు ఆకలిచావులకు గురౌతున్నారంటే నమ్మలేకపోయాం. వారిపరిస్థితి అంతదుర్భరంగావున్నదనేదిగూడా విశ్వసించడం కష్టంగా వుండేది. కాని మనరాష్ట్రంలో చేనేతకార్మికుల స్థితి, ఎంతవిషమంగావుందో తెలిసికొనుటకు యీఒక్క సంఘటనచాలు. ఎవ్వరి దృష్టికి రాకుండా, యింకెన్ని నిండు ప్రాణాలు 'హరీ' అంటున్నవో! మద్రాసుప్రభుత్వం వీరివిషయంలో తగినజీవన వసతులు ఏర్పరచకుంటే, యీచావులు ప్రభుత్వానికి తీరని అపప్రతిష్ఠను సమార్చగలవు.

——

నెల్లూరు మినీటాకీస్‌లో

త్వరలో విడుదల

చంద్రవంక

రఘురామయ్య - కాంచన్ నటించిన తెలుగుచిత్రం

ఇంకా విడుదలకు సిద్ధంగావున్న చిత్రాలు:

★ లైలామజ్ను (తమిళం)
★ ఇంబవల్లి ,,
★ మంగయార్కరసి ,,
★ భక్తశ్రీయాళ (తెలుగు)

వివరాలకు :

నెల్లూరు వెంకటరెడ్డి,
[నెల్లూరుజిల్లా డిస్ట్రిబ్యూటర్]
వదుగుపాడు — నెల్లూరుజిల్లా.

# చిత్రజగత్

## ఆర్థిక విజయం దృష్ట్యా "పాతాళభైరవి" ఈఏటి ఉత్తమచిత్రం

*** మహాదేవన్ ***
[ విజయవాడ ]

ఒక్క తెలుగుఫిలింస్థాయి, విశిష్టతలను నిర్ణయించడం ఆ ఫిలింకువచ్చిన డబ్బునుబట్టే అయినట్లయితే పాతాళభైరవి యీసంవత్సరంలో విడుదలయే చిత్రాలన్నిటిలో ఉత్తమమైన వాటిలో ఒకటిగా పరిగణించబడడానికి ఏ సందేహం ఉండనవసరంలేదు. విజయప్రొడక్షనువారి రొట్టెవిరిగి నేతిలోపడ్డట్టే ఎంచవచ్చు పాతాళభైరవి చిత్రం మాటేక. దుర్గా కళామందిరంలో విడుదలకు ఒకరోజు ముందుగా పురప్రముఖులకు, పత్రికా విలేకరులకు, స్థానిక డిస్ట్రిబ్యూటరు, ఎగ్జిబిటర్లకు "పాతాళభైరవి" చూపించారు. కళామందిరం మేనేజరు శేషగిరిరావుగారు అతిథులను ఆహ్వానించారు.

పాతాళభైరవి కథ మామూలు పుక్కిటిపురాణమే—అనగా అనగా ఉజ్జయినీకి ఒకరాజు, ఆ రాజుకు 'ఇందు' అనే కూతురు, ఆ రాజు కూతురు విహరించే తోటకాపు ముసలమ్మకు ఒకకొడుకు. పేరు తోటరాముడు, ఒకేరాముడుఅని. కాబోయే కథానాయకుడుగనుక ఒక విదూషకుడు కావల్సిన 'అంజి' అనే తమ్ముడు. రాణీగారితమ్ముడు ఒకడుంటాడు. ఆమెకు, కూతురునుతమ్ముడికిచ్చి పెళ్లి చేయాలని కోరిక; ఈ రాజస్యాలకుడు ప్రజల పండనను పన్నులంపేరుతో దోపిడిచేస్తూవుంటాండే వాడిని తోటరాముడు తన్నినకారణం రాజసన్నిధికి రప్పించబడినప్పుడు మొదటి చూపులోనే రాజు కూతురుకు తోటరామునిపై ప్రేమ అంకురిస్తుంది. అదివరకే తోటలో దొంగతనంగా రాజకుమారిని చూచాడు తోటరాముడు. తరువాత కొన్ని సన్నివేశాలు కలుగుతాయి వీరిద్దరిప్రేమ పెంపొందడానికి, ఒకేరాముని సాహసకృత్యాలు ఆమెకు వ్యక్తం కావడానికి సర్పస్పర్శ కారణంగా రాజకుమారుడు జాతకంమారిపోవడం, జ్యోతిష్యులు చెప్పినదానిమూలాన రాజకుమారికుటుకు

—తరువాయి 15 పేజీలో

### పాకిస్తానులో డ్యాకుమెంటరీలకు ప్రోత్సాహం

డ్యాకుమెంటరీ చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికై పాకిస్థాను ప్రభుత్వం, ఈ సంవత్సరానికి రు 10,00,000 గ్రాంటు మంజూరుచేసింది.

### మాస్కోలో సైన్సుచిత్రాల థియేటర్

★

మాస్కో నగరంలో ఒక ప్రత్యేకమైన సినిమాథియేటర్ శాస్త్రచిత్రాలకై ప్రారంభించబడింది. దీనికి 'సైన్సు-అండ్-నాలెడ్జి' అనగా శాస్త్రమూ, విజ్ఞానమూ అనే పేరు పెట్టారు. ఈ థియేటర్‌లో కేవలం శాస్త్ర సంబంధమైన డాక్యుమెంటరీ చిత్రాలనే మాత్రం ప్రదర్శిస్తారు.




### సాధనావారి రెండవచిత్రం

అపూర్వ ప్రజాభిమానాన్ని చూరగొనగలిగిన "సంసారం" చిత్ర నిర్మాతలైన సాధనావారు తమ రెండోచిత్రాన్ని ఏప్రిల్ 7 తేదీనాడు ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

*** *** ***

### సూర్యప్రభ వివాహం

నాట్యాచార్యులు శ్రీయుతులు వేదాంతం రాఘవయ్యగారు, తెలుగుతార శ్రీమతి సూర్యప్రభను వివాహం చేసుకొన్నారని మద్రాసు ఆంగ్ల వారపత్రిక "సండేటైమ్సు" వార్త.

*** *** ***

### వినోదాపిక్చర్సువారి ప్రొడక్షన్ నెం. 2

వినోదా పిక్చర్సువారు తమ మొదటి చిత్రం "స్త్రీసాహసం" పూర్తిచేశారని, "దేవదాస్" అనే చిత్రానికి కొన్ని పాటలు రికార్డుచేశారని తెలుస్తున్నది.

*** *** ***

### తమిళచిత్రానికి చిత్రపువారి దర్శకత్వం

సేలం పురవాసులు అశోకా పిక్చర్సువారు "నా సోదరి" అనే చిత్రాన్ని తమిళంలో మద్రాసులో నిర్మించదలచారని – త్యాగరాజ భాగవతార్ ఇందులో నటించవచ్చునని – ఈ చిత్రాన్ని శ్రీ చిత్రపు నారాయణమూర్తిగారు డైరెక్టు చేయవచ్చునని వార్తలు వినిపిస్తున్నాయి.

*** *** ***

### క్రొత్త సినిమాకంపెనీ

"నాపతి"—మిస్టర్ టి. ఆర్. రామచంద్రన్, ప్రసిద్ధ తమిళహాస్యనటుడు సారంగపాణి, సంగీత దర్శకుడు అబ్దుల్ ఖాదర్ వీరందరుకలిసి శ్రీ ఏ. టి. కృష్ణస్వామిగారు 'జయంతిపిక్చర్సు' అనే క్రొత్త సినిమాకంపెనీ స్థాపించారు. వీరు ప్రథమంలో ఒక సాంఘిక చిత్రం నిర్మిస్తారట.

# రైతు ఆదాయాన్ని అభివృద్ధిచేయుటకు అప్పిచ్చేవాడిదోపిడిని వెంటనే అరికట్టడం అవసరం




కుమరప్పకమిటీవారి వ్యవసాయ సంస్కరణల నివేదికనుండి నాలుగుఅధ్యాయాలు పూర్తిఅయినవి. మనదేశములోని వివిధ వ్యవసాయ విధానాలనుగూర్చి, భూమిహక్కులు, సహకార వ్యవసాయం. నూతన భూనిర్వహణ యంత్రాంగం—అనే అంశాలనుగూర్చి విశదంగా చర్చించబడింది.

కుమరప్ప కమిటీవారు సిఫారసుచేసే వ్యవసాయ సంస్కరణలను అమలుపరచ డానికి అవసరమైన నూతన భూనిర్వహణ యంత్రాంగ నిర్మాణ వివరాలు గడచిన రెండు మూడువ్యాసాలలో వివరించబడింది. ఈక్రింది విధంగా భూనిర్వహణయంత్రాంగం నిర్మితమవుతుంది:— కేంద్ర ల్యాండుకమీషను, దానిక్రింద రాష్ట్రీయ ల్యాండు కమీషను, దానికి లోబడి—రూరల్ సైకాన్పింగుబోర్డు, ఎంప్లాయ్‌మెంటుబ్యూరో, రాష్ట్ర ల్యాండ్ ట్రిబ్యునల్, రాష్ట్రీయ కేతన్‌బోర్డు, పరిశోధన, లెక్కలసేకరణలబ్యూరో, రీజనల్ అథారిటీ వుంటాయి. ఈ రీజనల్ అథారిటీక్రింద గ్రామీణసంస్థలు నిర్మించబడుతాయి.

ప్రస్తుత వ్యాసంతో, 5వ అధ్యాయం ప్రారంభమవుతుంది. దీనిలో రైతాంగపు ఋణగ్రస్థత, అర్థికం, ధాన్యవిక్రయం"—అనే విషయంపై చర్చించబడుతుంది.

—ఎడిటర్.

ఉత్పత్తిసామర్థ్యం హెచ్చించటంవల్లనూ, ఆదాయంలోనుంచి అయ్యేఖర్చులను కనిష్ట పరిమితికి తగ్గించడంవల్లనూ, వ్యవసాయ జనాభాయొక్క ఒక్కొక్కరి ఆదాయాన్ని పెంపుచేయవచ్చు. ఆదాయాన్ని పెంపుచేసేది, దానిని ఖర్చుచేసేది అనే రెండుఅంశాలూ పరస్పరం అనటానికి సందే హంలేదు. గడచిన నాలుగు అధ్యాయాలలో వ్యవసాయదారుని ఆదాయం హెచ్చించే అంశాలనుగూర్చి ముచ్చటించాం.

గ్రామంలో అప్పులిచ్చేవాడూ ధాన్యాన్ని అమ్మకం జరిపేవాడూ రెండూ ఋణదాతఒక్కడే నిర్వహిస్తున్నాడు. రైతుఆదాయం ఈ రెండు మార్గాలా ఊడ్చివేయబడుతూంది. ఈ దోపిడి, రెండుప్రక్కలా పదునుగలిగిన కత్తిలాగా పని చేస్తుంది. — నిరుపేదలైన వ్యవసాయదారులు అప్పులకు అధికవడ్డీలు ఇచ్చుకోవలసిరావటం ఒకప్రక్కా తాను పండించిన పంటను తక్కువధరలకే అమ్ముకోడం, రెండోప్రక్క,కనుక ఒక 'దుష్టవలయం' ఏర్పడిందన్నమాట—దారిద్ర్యం రైతును ఋణదాత గుప్పిట్లోకితోస్తుంది, ఆ ఋణదాత అతన్ని మరింత దరిద్రుణ్ణిచేసి వదలిపెడ్తాడు. దాంతో అతడు ఇదివరకుపండించే పంటకంటె తక్కువే పండించగల్గుతాడు; అందువల్ల అతనికివచ్చే ఆదాయమూ మరింత తగ్గిపోతుంది. ఇలా రైతుల దారిద్ర్యవలయం తిరుగుతూనే వుంటుంది.

అప్పిచ్చేవాడి దోపిడినుంచి రైతును విముక్తి చేస్తేనే అతని (రైతుయొక్క) ఆదాయం పెంపు చేసేకృషి ఫలిస్తుంది. అప్పిచ్చేవాడికి కొన్ని నిబంధనలు ఏర్పర్చడం, సరిసుగా, సకాలంలో దీర్ఘకాలపు ఋణాలు, స్వల్పకాలపు ఋణాలు. రెండింటినీ అందివ్వగల సంస్థలను ఏర్పర్చడం కోఆపరేటివ్ సొసైటీలద్వారా ధాన్యం అమ్మకం జరపడం—వీటిద్వారా రైతుకు అప్పిచ్చేవాడి దోపిడి నుండి విముక్తిలభిస్తుంది. ఈకృషి మరింతముఖ్యంగా జరగటం అవసరం; ఎందుచేతనంటే, రైతు ఆదాయాన్ని పెంపుచేసేకృషి ఫలించటానికి, ఇంతవరకూ సిఫారసుచేసిన వ్యవసాయ సంస్కరణలు అప్పిచ్చేవాడి దోపిడినుండి వెంటనే రైతు విముక్త

—తరువాయి 14 పేజీలో

# వ్యవసాయదార్ల స్థితిగతులనుగూర్చి భారత ప్రభుత్వ పరిశీలన

## వందలూరు గ్రామంలో రైతుల హీనజీవిత ప్రమాణం.

భారత ప్రభుత్వ కార్మికశాఖ ఉపకార్యదర్శి, శ్రీ సదాశివప్రసాద్ గారి పర్యవేక్షణక్రింద భారతదేశంలోని వ్యవసాయదార్ల పరిస్థితులనుగూర్చిన పరిశీలనజరుగుతున్నది. వందలూరులో జరిగిన పరిశీలనపై ఒక నివేదిక తయారుచేశారు. భారత వ్యవసాయదారుని సాధారణ ఆర్థిక పరిస్థితిని నిర్ణయించడానికి ఉపయోగపడు లెక్కలు, వగైరా ముఖ్యమైనభోగట్టా ఈ నివేదికలో ఉన్నది.

1948 సం॥పు కనీసపు కూలీలచట్టం (మినిమమ్ వేజెస్ఆక్టు.) ప్రకారం, కనీసపుకూలీలను నిర్ణయించడంకోసం, కేంద్ర లేబర్‌మంత్రివర్గంవారిచే వ్యవసాయదార్ల పరిస్థితులను గూర్చి పరిశీలన జరుపబడుతున్న 813 గ్రామాలల్లో వందలూరు ఒకటి.

పై నివేదికనుబట్టి, సరాసరిన ఒక్క వ్యవసాయదారుని కుటుంబఖర్చు సం॥రానికి రు 382-8-0; ఆ కుటుంబానికి వచ్చేఆదాయం రు 322-9-7 ఆదాయంతక్కువ, ఖర్చు ఎక్కువ అన్నమాట. ఈఖర్చులో నూటికి 75 పాళ్ళు ఆహారానికవుతుంటే, గుడ్డలకు చెప్పులకు అయ్యేఖర్చు నూటికి సుమారు 12 పాళ్ళు మాత్రమే. వ్యవసాయదారుని ఆహారం హెచ్చు ?? పరిమాణంలోనూ పుష్టిలోనూ చాలా హీనంగావుందనికూడా నివేదిక తెలుపుతూంది. కాయధాన్యాలను ఎక్కువగా వాడుతున్నారు. కాయగూరలు, మాంసం, చేపలు—ఇవి చాలాతక్కువగా (నూటికి 14 పాళ్ళు) వాడుతున్నారు. వ్యవసాయదార్లు చాలామట్టుకు అప్పపాలైవుంటున్నారు. 54 వ్యవసాయదారుల కుటుంబాలలో 15 కుటుంబాలు ఋణగ్రస్థమై వున్నాయట. సరాసరి ఒక్కొక్క కుటుంబానికి రు 42. అప్పుబడివుండట.

వ్యవసాయదార్ల ఆదాయం స్వల్పంగా వుండటానికి కారణాలు; ముక్కలు ముక్కలైన, కుటుంబపోషణకు చాలని చిన్నచిన్న పొలాలు, పెద్దసంసారాలు, ఉపవృత్తులేవీలేకపోడం-ఇవన్నీ. గ్రామంలోని పొలాలు అధికభాగం 2 ఎకరాలకు లోబడ్డవే.నూటికి 33 పాళ్ళు, 2 మొదలు 5 ఎకరాలకు లోపుగా, నూటికి 4 పాళ్ళుమాత్రమే 10 ఎకరాలకు లోపుగావున్నాయి. సరాసరి ఒక కుటుంబంలో ఐదేసిమంది వుంటారు. వీరిలో సంపాదించేవాళ్ళు ఇద్దరైతే, వాళ్ళమీద ఆధారపడివుండేవాళ్ళు తక్కిన ముగ్గురూను.

వ్యవసాయదార్లు సంవత్సరానికి 200 దినాలు పనిచేస్తున్నారు. ఇందులో వ్యవసాయ సంబంధమైన పనులు 134 దినాలు. ఉపవృత్తులు 66 దినాలు పనిచేస్తున్నారు. ఈ ఉపవృత్తులు ఏమంటే, మట్టి పని, తాటాకు కొట్టడం, కట్టెలు కొట్టడం, బండ్లు తోలటం.

పై నివేదికలో చెప్పబడిన ఇతర అంశాలు:— వందలూరులో ఒక మిషనరీస్కూలు, ఒక డిస్ట్రిక్టు బోర్డు ఆస్పత్రి, గ్రామానికి సుమారు 4 మైళ్ళ దూరాన కొన్ని ప్రయివేటు ఆస్పత్రులు వున్నాయనీ, రోడ్లు బాగున్నాయనీ, ఈ గ్రామంలో పండినధాన్యం, 12 మైళ్ళదూరానవుంటే పట్టెయి గ్రామంలోని మండీకి బళ్ళమీద తోలుకు పోతారనీ.

పైనతెలిపిన విషయాలన్నీ కార్మికశాఖ ఉపకార్యదర్శి శ్రీ సదాశివప్రసాద్ గారు తయారు చేసిన నివేదికలోవున్నాయి. అయితే అందులో తెలిపిన అభిప్రాయాలు ప్రభుత్వానివి కావని ప్రసాద్ గారు ఉపోద్ఘాతంలోనే చెప్పారు.

---


శిస్తు తగ్గుదల చట్టం

*

వెల 2 అణాలు, పోస్టేజి 9 పైసలు

"జమీన్‌రైతు" మేనేజరుకు వ్రాయండి.



గనోక్వీన్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.



విటా ★ అశోక

స్త్రీ ల పాలిటి వరప్రసాదిని

శ్వేతర క్తప్రదరము—ఋతుశూలలు—ఋతుబద్ధము—వడుమునొప్పి—నడ్రకుటు బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టుటానిక్కుగా పనిచేయును—

వెల సీసా రు 2—8—0 లు

సి. ఆర్. గోపాల్‌బ్రదర్సు—ట్రంకురోడ్డు—నెల్లూరు.



శాస్త్రీయమైన

భృంగా

మలక తైలం

*



కల్పాశ్రమము

నెల్లూరు

# ప్రాపంచిక దృష్టి, విమర్శక దృక్పథం (రష్యా తప్పులనుగూడా విమర్శించగలిగే మనఃస్వాతంత్ర్యం), సలక్షణమైన జాతీయ ప్రజాసేవ - ఇవే విశ్వశాంతికి మార్గాలు ★

## లోకాభిరామాయణం

చుండి జగన్నాథం


పర్షియా (ఈరాన్)లో అకస్మాత్తుగా కల్లోలం పుట్టింది. దీనికి హేతువు ఏమిటి. నూనె (కిరసిన్, పెట్రోల్) గనులు ఆ దేశంలో వున్న సంగతిని మొదట ఆంగ్లేయులు తెలుసుకుని, ఆంగ్లో-ఈరాన్ ఆయిల్ కంపెనీద్వారా నూనెతీత, నూనె వ్యాపారం ఆరంభించారు. చాలాకాలం నిలువు దోపిడి జరిగింది.

పర్షియాలో రీజా షా పహ్లవి అధికారానికి వచ్చినతర్వాత దేశంపేరూ, రూపురేఖా మారినవి. పర్షియా ఈరాన్ అయినది. దేశప్రజలకు విద్యాసక్తి పెరిగింది. చైతన్యం కలిగింది. అంతట ఆంగ్లో-ఈరాన్ కంపెనీవారిమీద ప్రశ్నలవర్షం కురిసింది:- 'ఎవరినిఅడిగి మీరిక్కడ పాదంపెట్టినారు? మా దేశంలో నూనెతీత మీరు సాగవలెనంటే మమ్ములను ఆడగవలెను. లేకుంటే ఖబడ్దార్!'

అంతట యుక్తిపరులైన బ్రిటిష్ వర్తక శిఖామణులు 'ఇదేనాభాగ్యం, మీరడిగేది? మీ దేశానికి మా లాభాలలో ఎంతకావలెనో చెప్పండి. గొడ్డుచాకిరిఅంతా మేం చేసుకుంటాము.'

అంతటు, చర్చలుజరిగి, బేరం కుదిరినది. వ్యాపారం ఆంగ్లేయులది, ఆ దాయంలో వాటా ఈరాన్ ప్రభుత్వానికి లభ్యమవుతుంది.

దరిమిలాన అప్పుడప్పుడు కొంతగొడవ జరుగుతూ వచ్చింది. దాని ఫలితంగా ఈరాన్ కంట్రోల్, ఈరాన్ వాటాభాగం హెచ్చుతూ వచ్చింది.



ఇంగ్లండులోని మహిళలకునో ఛీప్లమునను సరించి తయారుచేయబడ్డ "మాదిరి" గృహం

ఆతర్వాత అటు రష్యావారూ, ఇటు ఆంగ్లో-అమెరికన్ పక్షం ఈరాన్‌లో నూనెగనులన్నీ తీసుకుని, ఈరాన్ క్షేమంనిమిత్తం, భూగ్యంకన్న మిన్నగా నడిపిస్తామని ముందుకురాగా, ఆడకత్తెరలో చిక్కుకలె ఈరాన్ నలిగిపోయింది.

కడపటికి, ఇటీవల పంపబడిన రష్యారాయబారి సామాన్యుని పాయాంలో, రష్యాలో పేరీ నదల గొట్టుకుని, కొత్తగా ఆంగ్లో అమెరికనులకూ ఏ కంట్రాక్ట్సులుయివ్వక, మధ్యమార్గంగా ఈరాన్ నడిచింది.

ఇంతలో ఒక తీవ్రవాద యువకమండలి దేశంలో పుట్టుకవచ్చింది. దీనిచరిత్ర వివరంగా తెలియదు. కాని దీనిఉద్దేశ్యం ఈరాన్ స్వేచ్ఛను కాపాడటం, 'బ్రిటిష్ దొంగలను' తరిమివేయుడం, వగైరాలు. అందుకై నూనెపరిశ్రమను జాతీయంచేయుండని, ఈ మండలి ప్రజాప్రదర్శనములను లేవదీస్తూ అమితంగా అధికారవర్గాన్ని ఒత్తిడిచేస్తున్నది. ఈ బృందంలో రష్యాతాలూకువర్గం ఎంతవున్నదో, ఇప్పట్లో చెప్పసాధ్యంకాదు.

—కొరత 11 వ పేజీలో

# ఆంధ్ర కాంగ్రెస్ ఎన్నికలో అధికార దుర్వినియోగం జరగదని ప్రధాని హామీ యివ్వాలి —ఆచార్య రంగా.

శ్రీ కళా వెంకటరావుగారు వారి మిత్రులున్నూ రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలలో పోటీచేయుటకే నిశ్చయించుకొన్నందున ఎన్నికలో రాష్ట్రకాంగ్రెసు సభ్యుల ప్రజాస్వామిక నిర్ణయమునకు బద్ధుడనైయుండుటకు నిశ్చయించుకొన్నాను. కోర్టు ఇంజక్షన్లవల్లా ఆగిపోయిన 30 నియోజక వర్గాలలోకూడా ప్రతినిధి యెన్నికలు జరగకముందే కార్యవర్గ ఎన్నికలు జరగాలని పట్టుపట్టడం పరిపూర్ణమైన ప్రజాస్వామిక నిర్ణయాన్ని ఆశించుట కాజాలదు. పోటీచేసేవారు రాష్ట్రమంతటా అన్ని నియోజకవర్గాలలోను ప్రతినిధుల ఎన్నికలు జరిగిన అనంతరం కార్యవర్గ ఎన్నికలను జరపాలని కోరియున్నట్లయితే ఆ కోరిక మరింత ధర్మసమ్మతమైనదిగను నిండైన ప్రజాస్వామిక సూత్ర సంయుతమైనదిగను యుండగలదు. కాని అట్లుగాక యింకనూ 30 నియోజక వర్గాలలో ప్రతినిధుల యెన్నికలు పూర్తిగాకముందే కార్యవర్గ యెన్నికలు జరగాలని పట్టుబట్టడంతో ఓటింగుకమిటీవారు గావించిన నిర్ణయాన్ని శ్రీ వెంకట్రావుగారు హర్షిస్తున్నారు. కోర్టులకు వెళ్లిన ఆంధ్రకాంగ్రెస్‌వాదులపట్ల తమకు విముఖ్యంకలదన్న విషయం వారు తెలుసుకున్నట్లుగా శ్రీ వెంకట్రావుగారు ప్రకటిస్తున్నారు. కానీ కోర్టులలో కాంగ్రెస్ ఎన్నికల విషయమై దావాలువేస్తూ ఎన్నికలకు అవరోధములు కల్పిస్తున్నవారికి యెవరు తెర వెనుకనుండి సాయం చేస్తున్నారో, ఏ కాంగ్రెస్‌వాదులు తమకుగల పలుకుబడినంతయూ ప్రయోగించి, ఎన్నికల కార్యక్రమానికి అవరోధాలు కల్పిస్తున్నవారికి తోడ్పడుతున్నారో. ఆంధ్ర ప్రజలకు బాగుగా తెలుసు.

శ్రీ కళావారున్నూ, వారి మిత్రులున్నూ కలిసి మద్రాసు ప్రధాని అనుమతితో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షత పదవికి ఒక మంత్రిని అభ్యర్థిగా నిర్ణయించారు. దీనివల్లా అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శిగారి సంపూర్ణ సహాయముతో, ఆంధ్ర కాంగ్రెస్‌లో 'మంత్రి వర్గీయులు' అనేటికబృందం యితర కాంగ్రెస్ వాదులకువ్యతిరేకులుగా వున్నారని తేలిపోయింది. కాంగ్రెసు నిబంధనలలో నిషేధించబడకపోయినా యింతకాలం వస్తున్న ఆచార సాంప్రదాయాలకు భిన్నంగా అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి; మరియు మంత్రులు యీవిధంగా రాష్ట్రకాంగ్రెసు వ్యవహారాలలో ప్రత్యక్షంగా మితిమించిన జోక్యాన్ని కలిగించుకుంటున్నారు.

కంట్రోళ్లు, పరిమిట్లమూలంగా తమకు లభించిన అదనపు అధికారాలు అవకాశాలు యీ యెన్నికల సందర్భంలో పక్షపాత ధోరణిని దుర్వినియోగపరచబడవని మద్రాసు ప్రభుత్వం హామీ యివ్వడమేగాక యీ విషయంలోవచ్చే ఫిర్యాదులు పరిశీలనకు పెట్టుటకు ప్రభుత్వం అంగీకరించుట ఉచితము. మద్రాసు ప్రధాని ఈవిధంగా హామీనిచ్చి తదనుగుణ్యంగా చర్యలకు గడంగరు రని కోరుకుంటున్నాను.

---


ప్రజారంజకమైన 10-వ వారం

నెల్లూరు మణీ టాకీస్‌లో

సాధనావారి మహోజ్జ్వల సాంఘిక తెలుగుచిత్రం

# సంసారం

లక్ష్మిరాజ్యం — ఎన్. టి. రామారావు — నాగేశ్వరరావు

రేలంగి — సురభి బాలసరస్వతి — పుష్పలత

త్వరలో:- చంద్రవంక — సౌదామిని





ఆధునిక పద్ధతుల ప్రకారము నేర్పయిన పనివారల చేత తయారు చేయబడిన అన్ని రకముల ఆభరణ ములు

దొరకుచోటు:

J. G. & Co.,



మార్చి 11 తేదీ ఇంపీరియల్ హోటల్‌లో జరిగిన సభలో ... శ్రీ ... 'మేము' ... దృశ్యం.

# ఊసుపోక...

[illegible]

# ★ ఇరాన్ నూనె గొనుగలో గ్రేట్ బ్రిటన్ గిరగిరలు

## అమెరికాపై రష్యా తీసిన తెరచాటు దెబ్బతో మధ్యప్రాచ్య రాజకీయాలలో ముసలం? ★

[illegible]

| | |
|---|---|
| యునైటెడ్ స్టేట్సు ఆఫ్ అమెరికా: | 1,66,000 |
| రష్యా | 28,000 |
| వెనిజులా | 26,000 |
| ఇరాన్ | 11,000 |
| డచ్ ఇండీస్ | 7,400 |
| కువెయిట్ | 6,600 |
| మెక్సికో | 5,700 |
| ఇరాక్ | 4,300 |
| కొలంబియా | 3,000 |
| ట్రినిడాడ్ | 2,500 |
| అర్జంటీనా | 2,400 |
| పెరూ | 2,100 |

[illegible]

— 10 పేజీ

## లోకాలోకనం

[illegible]

# యుగోస్లోవియాలో రెండో రంగం?

[illegible]

# ★ మిఠాయ్ వర్తకుడు మొరాకో సుల్తాన్ ★ ట్రామ్ లెఖలో 'ఫేల్' అయ్యాడు!

[illegible]

## ★★ వెలుగులోని వ్యక్తులు ★★

[illegible]

# ఈశాన్య భారతంలో కొ... జాతుల గందరగోళాలు

## కమ్యూనిస్టులు తెచ్చిపెడుతున్న ఈ కల్లోలాలను ... ఉపేక్షించకూడదు

[illegible]

## గారోలు

[illegible]

## లూషాయిలు

[illegible]

## నాగాలు

[illegible]

## అహోములు

[illegible]

